జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 12 | మార్చి | 2025 ♦ పేజీలు : 6



## చొప్పదండి పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిపి



**చొప్పదండి, మార్చి 12 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్

మిగతా 2 లో...



## ఇటుక బట్టి కార్మికుల...
# పిల్లలకు ప్రత్యేక బోధన

- యూనిఫామ్ తో పాటు బ్యాగు, షూ అందజేస్తాం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, మార్చి 12, (ప్రజాజ్యోతి ):** వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటుక బట్టి కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న సుమారు 50 మంది కార్మికుల పిల్లలతో ఒడియా, హిందీలో భాషల్లో మాట్లాడారు. వారికి ఇస్తున్న ఆహారం,

మిగతా 2 లో...



## రైతు నేస్తాలుగా మారిన..
# వ్యవసాయ డ్రోన్లు

- కూలీలు దొరకక ఇబ్బందులు పడ్డ రైతులు డ్రోన్ల వినియోగం
- డ్రోన్ తో ఉపాధి పొందుతున్న యువకుడు కుంట గోపాల్.

**చిగురుమామిడి మార్చి 12(ప్రజా జ్యోతి ):** వ్యవసాయ డ్రోన్ లు సాగులో సాంకేతికతను పెంచేందుకు సరికొత్త రెక్కలు విప్పాయి.రైతులు ఎదుర్కొంటున్న కూలీల కొరత తీర్చేందుకు డ్రోన్ల వినియోగం ఓ పరిష్కార మార్గంగా చూపుతున్నాయి.కొందరు యువకులు డ్రోన్లను కొనుగోలు చేసి రైతులకు దగ్గరగా చేస్తున్నారు.వివిధ రకాల పంటలకు స్ప్రే చేయాలంటే కూలీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.వ్యవసాయం తీరు రోజు రోజుకు మారుతుండడంతో, మార్పులకు అనుగుణంగా రైతులు

మిగతా 2 లో...

## ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సదరం క్యాంపులు సజావుగా జరుగుటకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- నిర్ణీత గడువులోగా దుస్తులు నాణ్యంగా కుట్టాలి
- యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై సమీక్షించిన జిల్లా కలెక్టర్.



**పెద్దపల్లి ప్రతినిధి (ప్రజాజ్యోతి), మార్చి 12:** ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను

మిగతా 2 లో...

## కలుషిత నీరు..
# జనం బేజారు..

- పట్టణాలలో తాగునీటి శుభ్రతపై పర్యవేక్షణ కరువు
- రంగు మారిన మున్సిపల్ నీరు త్రాగునీరు ఇలా వస్తే తాగేది ఎలా..?

2 లో...



# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని, సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ. డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల పనుల కోసం మహిళా సంఘాలలో గల నైపుణ్యం కలిగిన టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు. ఏక రూప దుస్తుల కట్టింగ్ కోసం బల్క్ కటింగ్ మిషన్, బటన్ కాజా మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, మండలంలో రెండు మూడు ప్రదేశాలలో స్టిచ్చింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఏక రూప దుస్తుల కుట్టు పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిపి






(మొదటి పేజీ తరువాయి...)
పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన

(మొదటి పేజీ తరువాయి...)
బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల పిల్లల కోసం యూనిఫామ్, షూ సాక్సులు, బ్యాగు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు పలు రాష్ట్రాల్లో సంచరించే అవకాశం ఉందని, అందువల్ల వారికి ఇంగ్లీషులో బోధించాలని, సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి సరైన చికిత్స, అనుబంధ ఆహారం అందించాలని ఆదేశించారు. డెంటల్ క్యాంపు నిర్వహించి పరీక్షలు చేయించాలని తెలిపారు. పరిశుభ్రతను, నాణ్యతను గురించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

- **ఆరవ తరగతి విద్యార్థులకు బోధించిన కలెక్టర్**

గట్టుపుత్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇక్కడి ఆరవ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. ఉన్నత రంగాల్లో రాణించేందుకు ఇంగ్లీష్ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## కలుషిత నీరు.. జనం బేజారు..

- **పట్టణాలలో తాగునీటి శుభ్రతపై పర్యవేక్షణ కరువు**
- **రంగు మారిన మున్సిపల్ నీరు త్రాగునీరు ఇలా వస్తే తాగేది ఎలా..?**

**జగిత్యాల్ టౌన్,మార్చి 12,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు సుతారిపేటలో గత కొన్ని రోజులుగా మునిసిపల్ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న త్రాగునీరు రంగు మారి సరఫరా కావడంతో ప్రజలు త్రాగడానికి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో తాగునీరు పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారు.జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో తాగునీరు పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారినపడి ఆస్పత్రుల పాల వుతున్నారు. ప ట్ట ణాల స్థాయిలో పలు రకాల పన్నులను ప్రజల నుంచి వసూలు చేస్తున్న యంత్రాంగం అందుకు అనుగుణంగా సదుపాయాలను మాత్రం కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలు క్షేత్ర స్థాయిలో ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.





## రైతు నేస్తాలుగా మారిన వ్యవసాయ డ్రోన్లు

(మొదటి పేజీ తరువాయి...)
పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కుంట గోపాల్ (సెల్ నెంబర్ 9010998967) అనే యువకుడు వివిధ రకాల పంటలకు స్ప్రే చేసేందుకు కూలీలు దొరకక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతుల అవసరాలకు అనుగుణంగా ఒక డ్రోన్ ను కొనుగోలు చేశాడు.డ్రోన్ కొనుగోలు విషయం ఖర్చుతో కూడుకున్నప్పటికీ డ్రోన్ ద్వారా ఉపాధి పొందుతున్నాడు. చిగురుమామిడి మండలంతో పాటు హుస్నాబాద్,సైదాపూర్, కోహెడ,తిమ్మాపూర్ తదితర మండలాల్లోని రైతులకు దగ్గరగా ఉంటూ రైతులు ఎవరు ఫోన్ చేసినా వెంటనే అందుబాటులోకి వచ్చి పంటలకు స్ప్రే చేస్తూ రైతన్నలకు అండగా నిలుస్తున్నారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా వరి పంటలకు,మొక్కజొన్న, వేరుశెనగ,పత్తి వివిధ రకాల తోటలకు పురుగుల మందులు స్ప్రే చేస్తున్నట్లు చెప్పారు. పంటలకు స్ప్రే చేసేందుకు కూలీలు దొరకక నాన్న ఇబ్బందులు పడే వాళ్ళమని, డ్రోన్ లో వినియోగం వచ్చాక అలాంటి ఇబ్బందులు ఇప్పుడు ఏమీ లేవని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ధరల్లో, తక్కువ సమయంలో డ్రోన్ల ద్వారా పంటలకు పిచికారి చేయటంతో పంటలను కాపాడుకుంటున్నామని రైతన్నలు చెబుతున్నారు. ద్విచక్ర వాహనానికి స్టాండ్ ను ఏర్పాటు చేసుకొని దానిపై డ్రోన్ ను బిగించి రైతుల పంట పొలాల వద్దకు తక్కువ సమయంలోనే చేరుకోగలుగుతున్నారు కుంట గోపాల్.

- **డ్రోన్ వినియోగంతో రైతులకు మరింత మేలు..**
- **కుంట గోపాల్ డ్రోన్ యజమాని**
- **సెల్ నెంబర్ 9010998967**



కూలీలు దొరకక,సమయానికి పంటలకు స్ప్రే చేయకపోవడంతో పంట దిగుబడి తక్కువ వచ్చేదని,డ్రోన్ వినియోగం వచ్చాక తక్కువ ఖర్చుతో,తక్కువ సమయంలో పురుగుల మందులు స్ప్రే చేస్తున్నామని,దీంతో అధిక పంట దిగుబడి వస్తుంది. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడి సాధించాలి.



# లేడీ అఘోరీకి మరోసారి పోలీసుల గట్టి ట్రీట్మెంట్

- లేడీ అఘోరీ ఆగడాలకు బ్రేకులు వేసిన సిరిసిల్ల జిల్లా పోలీసులు
- వేములవాడకు వస్తున్నట్లు సమాచారం అందడంతో అప్రమత్తమైన పోలీసులు
- గత కొద్దిరోజులుగా హల్చల్ చేస్తున్న లేడీ అఘోరీ
- సిరిసిల్ల సరిహద్దుల్లో భారీ బందోబస్తుతో కట్టడిచేసిన పోలీసులు
- గట్టి యాక్షన్ తీసుకున్న సిరిసిల్ల పోలీసులు.






**ఎల్లారెడ్డిపేట, మార్చ్ 12, (ప్రజాజ్యోతి) :** తెలుగు రాష్ట్రాల్లో గత కొంతకాలంగా హల్చల్ చేస్తున్న అఘోరీ రాజన్న సిరిసిల్ల జిల్లా సరి హద్దు అయిన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంవద్ద మరోసారి అఘోరీ ప్రత్యక్షమైంది. అఘోరీ వేములవాడకు వస్తున్నట్లు సమాచారం అందడంతో అప్రమత్తమైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సిద్దిపేట నుండి సిరిసిల్ల వచ్చే రహదారి మధ్యలో జిల్లా సరి హద్దు ప్రాంతమైన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామశివారులో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అఘోరీ సిద్దిపేట– సిరిసిల్ల మార్గం లోని జిల్లెల్ల వద్దకు చేరుకోగానే పోలీ సులు అడ్డుకున్నారు. సుమారు 50 మంది పోలీసులు సరిహద్దు జిల్లెల్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకోవడం పట్ల అఘోరీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయితే లేడీ అఘోరీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో ఉన్నటువంటి దర్గాను తొలగించాలని గత కొద్ది కాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనివల్ల మతప రమైన సమస్యలు తలెత్తుతాయని పోలీసు అధికార వర్గాలు భావిస్తూ లేడీ అఘోరిని కట్టడి చేస్తున్నారు.. అయితే లేడీ అఘోరి గురించి చేస్తున్న ఆకృత్యా లను ప్రజలు సహించడం లేదు ఇంకా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకో వడం లేదని సిరిసిల్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా లేడీ అఘోరి ఆటలు సాగనివ్వద్దని స్థానికులు కోరుతున్నారు.

## సీనియర్ పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన టీడబ్ల్యుజేఎఫ్ నాయకులు



**జమ్మికుంట, మార్చి12 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరే షన్ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్ తండ్రి దొడ్డే నర్సయ్య ఇటీవల మృతి చెందారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి బుధవారం మృతుడు నర్సయ్య చిత్రప టానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు..వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు.. నర్సయ్య ఆత్మ ఎక్కడున్నా ఆత్మశాంతి కలగాలని కోరారు.. ఈ సందర్భంగా టి డబ్ల్యా జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, హుజరాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌద మల్ల యోహన్, వలిపిరెడ్డి శ్రీనివాస్, ఖాజా ఖాన్ తోపాటు పలువురు పాత్రికే యులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత



**కాల్వశ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 13:** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని భూషన్నపల్లె గ్రామంలో గల ఆంగ్ల మధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 44 మంది విద్యార్థులకు కీర్తిశేషులు ముసుకు లింగారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు ముసుకు మధుకర్ చేతుల మీదుగా విద్యా ర్థులకు పెన్నులు పెన్సిళ్లు రబ్బర్లు స్కేలను బుధవారం రోజున పంపిణీ చేశారు ఆయన్ని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ కొనుకటి శ్రీవాణి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునికి సన్మానం



**ముస్తాబాద్ మార్చి 12(ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ మానవ హక్కుల కమి షన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యకులుగా నియామకం అయిన మహమ్మద్ జహంగీర్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన రాజన్నసిరి సిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య.ఈ కార్యక్రమంలో ముస్తా బాద్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు,కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షు లు మెంగని మనోహర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం స్వామి,తి రుపతి నాయక్,శంకర్ నాయక్,ప్రభు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పలు గ్రామాల రైతులు



**ముస్తాబాద్ మార్చి 12 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలంలోని పలు గ్రా మాలలో నీళ్లు లేక పం టలు ఎండిపోతున్న సం దర్భంలో నియోజకవర్గ ఇంచార్జ్ కే.కే మహేం దర్ రెడ్డి ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ నుండి నీటిని విడుదల చేపించారు.సి ద్దిపేట జిల్లాలోని నారా యణరావుపేట మీదుగా ఇబ్రహీంపూర్ చెరువు నిండుకొని అక్కడి నుండి నక్క వాగు చేరుకోని నక్క వాగు నుండి ముస్తాబాద్ మండలానికి సంబంధిం చిన గన్నెవాని పల్లె,సేవలాల్ తండా,పోతుగల్,తెర్లుమద్ది,గండి లచ్చపేట్, ఆవునూర్, తుర్కపల్లి వాగులోకి చేరనున్న మల్లన్న సాగర్ నీరు.మండలం లోని రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి నీటిని అందించిన కేకే మహేం దర్ కి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు అధికారులకు ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలియజేసిన రైతులు.

## గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమం ప్రారంభించిన భారత రాష్ట్ర సమితి నాయకులు



**ఎల్లారెడ్డిపేట, మార్చ్, 12 (ప్రజాజ్యోతి):** గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు మాజి మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు విద్యార్థులకు పెన్నులు మరియు ప్యాడ్లు పంపించి విద్యార్థిని విద్యార్థులకు అందజేయించారు. ఈ సందర్భంగా భారతీయ సమితి పార్టీ నాయ కులు మాట్లాడుతూ విద్యార్థులు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువునేర్పిన గురు వులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత చదువులు చదివేందుకు పదవతరగతి మొదటి మెట్టని తెలిపారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చద వాలని మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు అన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రస మితి పార్టీ ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు మండల అధ్యక్షులు వరుస కృష్ణ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మీసం రాజం, నేవూరి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పందిళ్ళ నాగరాణి, పరుశరామ్ గౌడ్, ఎల్లారెడ్డిపేట మండలం మైనారిటీ అధ్య క్షులు అప్సర, మండల వైస్ ప్రెసిడెంట్ ఆకుల మురళీమోహన్, గ్రామశాఖ అధ్య క్షులు ఎడ్ల సందీప్, ఎలగందుల నర్సింలు, బాధ రమేషు, అజ్జు, బందర బాల్ రెడ్డి, చందనం శివరామకృష్ణ, గడ్డం వెంకటేష్, దేవేందర్, గుండాడి వెంకన్న, ముష్కం పవన్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, బ్రహ్మచారి, వెంకటేష్ , వంశీ, రాజు, హసన్, ధర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## శునకాల శబ్దం, బెదురుతున్న కోతులు పక్షులు



**చొప్పదండి, మార్చి 12 ( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా చొప్పదండికి చెందిన రాజన్నల తిరుపతి అనే రైతు వినూత్న ఆలోచనతో తన పంటను కాపాడుకుం టున్నారు. తాను మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా.. కోతుల గుంపు, పక్షులు వచ్చి పాడు చేసేవి. చేతి కందే దశలో పంట దెబ్బతింటుం దనే ఉద్దేశంతో బ్యాటరీతో కూడిన మైక్ చేనులోని ఒక చెట్టుకు కట్టాడు. మైక్ లో కుక్కల అరుపులు రికార్డు చేసి ఉదయం నాలుగు గంటలు, సాయంత్రం నాలుగుగంటలు వినిపించేలా చేయ డంతో కోతులు, పక్షుల బెడద తగ్గిందని రైతు తెలిపారు.

## విద్యార్థులు భవిష్యత్తుపై దృష్టి సారించాలి

- రాగం పేటలో కుక్కల బెడద.



**చొప్పదండి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** రాగం పేటలో కుక్కల బెడదను నివారించాలని చొప్పదం డి మండలం ఎంపీటీసీ ఫో రం మాజీ అధ్యక్షులు సింగి రెడ్డి కృష్ణారెడ్డి కోరారు. స్థానికులను కరిచి తీవ్ర గాయాల పాలు చేస్తున్న కుక్కలను సంహరించిప్ర జలను కాపాడాలని అన్నారు. వీధికుక్కలను సంహరించకుండ ప్రభుత్వము అడ్డు పడుతుందని పంచాయతీ, మున్సిపల్ అధికారులు చెబుతున్నారని అన్నారు.రాగంపేట గ్రామంలో బుధవారం ఉదయం దీకొండ లక్ష్మి, లింగ మ్మ, సిర్ర రిషిక, దయ్యాల లస్మయ్య లను కుక్కలు కరిచాయి. బాధితుల కుటుంబ సభ్యులబాధితులనుచొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి తరలిం చారు.వీధి కుక్కలకు జడిసి చిన్నపిల్లలు బడికి వెళ్ళడానికి జంకుతున్నారని, ఇంటి ముందు సేద తీరుతున్న వృద్ధులకు , పిల్లలకు వీధి కుక్కలు ప్రమాదక రంగా తయారయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణం ప్రజలకు ప్రమాదక రంగా మారిన వీధి కుక్కల నిర్మూలించే విధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రజ లను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 10 వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి





**కరీంనగర్ బ్యూరో, మార్చి 12, (ప్రజాజ్యోతి):** అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ





**కరీంనగర్ బ్యూరో, మార్చి 12, (ప్రజాజ్యోతి):** అలీంకో సంస్థ సహకారంతో, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని భవిత కేంద్రాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను పంపిణీ చేశారు. ముఖరం పురాలోని భవిత కేంద్రంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దివ్యాంగ విద్యార్థులకు సహాయపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని భవిత కేంద్రాలలో దివ్యాంగుల ఆలనా పాలన చూస్తున్న సిబ్బంది సేవలు గొప్పవని కొనియాడారు. 108 మంది పిల్లలకు సహాయ ఉపకరణాలు అవసరంగా గుర్తించి, కాలిపర్, వీల్ చైర్, ట్రై సైకిల్ వంటి ఉపకరణాలు అందజేశామని తెలిపారు. భవిత కేంద్రాల్లో దివ్యాంగుల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. భవిత సిబ్బందికి కేంద్రంలోఎలాంటి అవసరం ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, భవిత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



**హుజురాబాద్ రూరల్ మార్చి 13 (ప్రజా జ్యోతి):** మహాజన నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ – 1, గ్రూప్ – 2 తదితర నియామకాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జీ తుంగ ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తెలంగాణలో ముందుగానే అమలు చేస్తామని, ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి ప్రస్తుతం వర్గీకరణ లేకుండానే గ్రూప్ – 1, గ్రూప్ – 2 తదితర ఫలితాలను ప్రకటించటం అనేది మాదిగలను మోసం చేయటమే అవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల ఉద్యమం తీవ్ర రూపం దాల్చక ముందే ఉద్యోగ నియామకాలను వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు నిలుపుదల చేసి తర్వాత వర్గీకరణ ప్రకారం నియామకాలు జరపాలని డిమాండ్ చేశారు. దీక్షలో కూర్చున్న వారిలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు వేల్పుల రత్నం, కలవల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి ప్రభాకర్, బొడ్డు సమ్మయ్య, కలకోటి సమ్మయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల, వీఆర్ఏల ముందస్తు అరెస్ట్

- అసెంబ్లీ ముట్టడి చేపట్టిన మాజీ సర్పంచ్ లు
- పెండింగ్ బిల్లులు రాక అప్పులపలైన సర్పంచ్ లు.




**జమ్మికుంట, మార్చి 12 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన జమ్మికుంట మండల మాజీ సర్పంచ్ లను జమ్మికుంట పోలీసులు బుధవారం ముందస్తు అరెస్ట్ చేశారు..రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే పెట్టిన డబ్బులు గత ప్రభుత్వం ఇవ్వలేదని , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇవ్వడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్ లు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మా ఆవేదన తెలపడానికి చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తుంటే పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమని అంకుషాపూర్, కోరపల్లి మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. చలో అసెంబ్లీ ముట్టడి కోసం రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు బయలుదేరి వెళ్లడానికి సిద్ధమైన మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు..ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి సర్పంచులను కాపాడాలని వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

### కనీస వేతనం 23,000 చేయాలి, వీఆర్ఏలు.

అరకొర జీతాలతో బతుకులు వెల్లదీస్తున్నామని చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడిచిన కష్టంగా ఉందని మాకు కనీస వేతనం 23000 చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న మండలంలోని పలువురు వీఆర్ఏలను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ, చాలీచాలని జీతాలతో పెట్టి చాకిరీ చేస్తున్నామని కనీస వేతనం 23000 చెల్లించాలని తమ ప్రధానమైన డిమాండ్ అని వారు పేర్కొన్నారు. గత ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా జీతాలు పెంచుతామని చెప్పి పెంచలేదని ఈ ప్రభుత్వం అయినా స్పందించి తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎట్టకేలకు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై లైట్ల మరమ్మతులు

- ప్రయాణికులకు ఇబ్బంది తలెత్తకుండా చూస్తాం
- సిసి కెమెరాల మరమ్మతులు చేపడుతాం
- మున్సిపల్ కమిషనర్ ఆయాజ్.






**జమ్మికుంట, మార్చి12( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పైన ఏర్పాటుచేసిన లైట్లు పనిచేయక పోవడం వల్ల బ్రిడ్జి పై చీకటి కమ్ముకొని అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివిధ వార్త పత్రికల్లో వచ్చిన కథనాలపై జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ స్పందించి లైట్స్ మరమ్మతులు చేపించారు.. మంగళవారం సాయంత్రం మరమ్మతులు చేపట్టి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై లైట్లు వెలుగడంతో ప్రయాణికులు కొంత ఉపశమనం పొందారు.. వీటితో పాటు బ్రిడ్జి పైన ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల మరమ్మతులను కూడా పోలీసు శాఖ వారితో కలిసి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకుని వస్తామని తెలిపారు. బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన డివైడర్లలో కొన్ని వాహనాలు ఢీకొనడం ద్వారా సిమెంటు బిల్లులు పోయాయని వాటిని కూడా కొత్తవి ఏర్పాటు చేస్తూ లైట్ వెలుతురు కమెరిసే విధంగా స్టిక్కరింగ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.

## నేటి నుంచి ఈకేవైసి మేళా

**హుజురాబాద్, రూరల్ మార్చి13 (ప్రజా జ్యోతి):** ఈనెల 13 నుంచి 31 వరకు పట్టణంలోని అంబుజా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఈకేవైసి మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఏజెన్సీ యజమాని, తెలంగాణ ఎల్పీజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి పివి మదన్ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట మండలాలు, పట్టణాల పరిధిలోని ఇండేన్ గ్యాస్ వినియోగదారులు తప్పక ఈకేవైసి చేసుకోవాలని సూచించారు. వినియోగదారులు ఆధార్, గ్యాస్ పేపర్ జిరాక్సులను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఇండియన్ ఆయిల్ వెబ్ సైట్ లో సైతం ఈకేవైసి చేసుకునే అవకాశం సంస్థ కల్పించిందని తెలిపారు. ఈకేవైసి ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ పొందేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే గ్యాస్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఐదు సంవత్సరాలకు మించి సురక్ష రబ్బరు ట్యూబులు వాడరాదని సూచించారు. కాలం చెల్లిన, నాణ్యత ప్రమాణాలు లేని రబ్బరు ట్యూబులను వాడినపుడు ప్రమాదాలు జరిగితే భీమా వర్తించదని తెలిపారు.

## బంగారంతో అతి చిన్న వరల్డ్ కప్ తయారుచేసిన స్వర్ణకారుడు



**రాయికల్, మార్చి12 ( ప్రజాజ్యోతి న్యూస్):** రాయికల్ మండలంలోని సింగ రావుపేట్ గ్రామానికి చెందిన స్వర్ణకారుడు ఇల్లెందుల నాగేందర్ 10 మిల్లి గ్రాముల బంగారము 300 మిల్లి గ్రాముల వెండి లతో అతి చిన్న వరల్డ్ కప్ తయారుచేశారు. ప్రత్యేక సందర్భాలలో నాగేందర్ సూక్ష్మ వస్తువులు తయారు చేస్తుండగా ఇప్పటివరకు అనేక సూక్ష్మ వస్తువులను తయారు చేశారు.. వరల్డ్ కప్ సందర్భంగా అతి తక్కువ ఖర్చుతో తయారుచేసిన వరల్డ్ కప్ పలువురుని ఆకట్టుకుంది.

# ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం
- ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలి
- ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25% రాయితీ
- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి.



**కరీంనగర్ బ్యూరో మార్చ్ 12, (ప్రజాజ్యోతి):** అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు.మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్టర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్యదర్శులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్. ఆర్. ఎస్ పై బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు.ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్. ఆర్. ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే 25 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు.అనధికారికంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. జిల్లాలో 68,405 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు రాగా 44,437 ఆమోదం పొందాయని తెలిపారు. కార్యదర్శులు, వార్డు స్థాయి అధికారులు ఎల్ ఆర్ ఎస్ రాయితీపట్ల ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. క్రమబద్ధీకరణకు రుసుము నిర్ణయించిన వారందరికీ సమాచారం చేరేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సుడా డిటిసిపిఓ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్లు సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూత

- 10 వేలు ఆర్థిక సహాయం.



**గోదావరిఖని , మార్చి 12 (ప్రజాజ్యోతి) :** సమతా ఫౌండేషన్ నిరుపేద యువతి వివాహనికి చేయూతనందించింది.రామగుండం కార్పొరేషన్ 9వ డివిజన్ జనగామ శివాలయంలో బుధవారం 3వ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన నిరుపేద యువతి వివాహం జరిగింది.సమతా ఫౌండేషన్ ప్రతినిధులు హాజరై రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. 150 మంది అన్నదానం చేశారు.దుర్గం నగేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో నిరుపేదలకు తమ వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.నిరుపేద యువ తి కావడంతో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశామని,రామగుండం ఎమ్మెల్యే మ క్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహాయంతో రూ.10వేలు అందజేసినట్లు తెలిపా రు.ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమ డు గుల మల్లన్న,బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య,ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేశ్,ఏఐటీయూసీ వ ర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్,కాంగ్రెస్ పార్టీ 4వ డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్,3వ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, 3వ మహిళా అధ్యక్షురాలు నాస సునీత,సమతా ఫౌండేషన్ సభ్యులు ముడిమడుగుల సురేష్,చీమల ఆ నంద్,జిమ్మిడి అశోక్,జనగామ స్వామి,చందనగిరి శివ ప్రసాద్,గూడూరు లవన్ కుమార్,మాస శాంత,ముడిమడుగుల సరోజ,కామేర పద్మ పాల్గొన్నారు.

## బర్రెల షెడ్డులో అగ్నిప్రమాదం గాయపడిన మూగజీవాలు





**ముస్తాబాద్ మార్చి 12(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో పాడి రైతు పీరాల వెంకటేష్ బర్రెల షెడ్డులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి.బర్రెల షెడ్డులో మూడు పాడి గేదెలు ఉండటంతో మంటలు గమనించి అక్కడే ఉన్న రైతు రాజయ్య షెడ్డు వద్దకు వచ్చేసరికి షెడ్డు సగం వరకు కాలిపోవడంతో మూగజీవాలను విప్పి షెడ్డు బయటకు పంపించాడు. చుట్టుపక్క రైతులు మరియు గ్రామస్తులు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసేసరికి పూర్తిగా షెడ్డు కాలిపోయింది.ప్రమాదానికి గురైన గేదెలను కరీంనగర్ డైరీ అత్యవసర వైద్య అంబులెన్స్ లో సంఘటన స్థలానికి వైద్యులు చేరుకొని చికిత్స అందించారు.జరిగిన నష్టానికి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు ఇంటర్ పరీక్షలకు 97.8 శాతం విద్యార్థులు హాజరు

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన.



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి-12:** బుధవారం జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 97.8 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథ్స్ 2/ బాటనీ 2/ పొలిటికల్ సైన్స్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (5107) మంది హాజరు కావాల్సి ఉండగా, (4995)మంది హాజరు కాగా,(112) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.8 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతి



**మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 12, ప్రజా జ్యోతి:** మండలం లోని వెంపేట శివారులో గత నెల ఫిబ్రవరి 25న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన లింగంపల్లి వెంకన్న( 60 ) మృతి చెందాడు. వెంకన్న ఫిబ్రవరి 25 నా మెట్ పల్లి నుండి ముత్యంపేట కు వెళ్తుండగా మల్లాపూర్ వైపు నుంచి వస్తున్న ఏపీ 29 జెడ్ 2276 గల ఆర్టీసీ బస్సు వెంపేట శివారులో వెంకన్న ద్విచక్ర వాహనానికి డీకొనగా తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నిజామాబాద్ కి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రి కి తరలించారు. పరిస్థితి విషమించడంతో నిన్న రాత్రి వెంకన్న మృతి చెందాడు. మృతుని కుమారుడు అంజయ్య పిర్యాదు మేరకు ప్రమాదానికి కారకుడైన ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేయబడింది. శవ పంచనామా జరిపి మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పాజెప్పినట్లు మెట్ పల్లి సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## బాలల కథల పుస్తకం లిటిల్స్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి-12 :** కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ గా పని చేస్తున్న పుల్లూరు జగదీశ్వర రావు రచించిన బాలల కథల పుస్తకం లిటిల్స్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఆవిష్కరించారు.24 కథల బాలల పుస్తకం తెలుగు ఆంగ్ల భాషలలో అందుబాటులో ఉందని, సైన్స్ ను అందరికీ ముఖ్యంగా విద్యార్థులకు తెలిసే లా చక్కగా చిన్న చిన్న కథలు చెప్పడం జరిగిందని, ఈ పుస్తకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల గ్రంధాలయాలకు కానుకగా అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, కాల్వ శ్రీరాంపూర్ నాయక్ తహసిల్దార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ అభివృద్ధిపై పాలకవర్గ సమావేశం

- గిడ్డంగుల నిర్మాణం కు కసరత్తు
- రైతులకు గిట్టుబాటు ధర అందించాలి
- చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం.



**జమ్మికుంట, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన తర్వాత మొదటి సారిగా పాలకవర్గ సర్వసభ్య సమావేశం బుధవారం చైర్పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సమావేశంలో మార్కెట్ కు వచ్చే ఆదాయం గురించి చర్చించడం తోపాటు అభివృద్ధి పనులకు కేటాయించిన నిధుల గురించి పాలకవర్గ సభ్యులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని వావిలాలలో నాబార్డ్ నిధులతో గతంలో ఉన్న ఐదేకరాల స్థలంలో గోదాము నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ స్థలము వివాదంలో ఉండడంతో ఆపివేయడం జరిగిందని అట్టి స్థల వివాదం సద్దుమణిగడం తో గోదాం నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. జమ్మికుంట కొత్త వ్యవసాయ మార్కెట్ పాత మార్కెట్ పరిధిలో మరమ్మత్తులకు ఉన్నటువంటి వాటిని సరి చేసే విధంగా అవసరమైన నిధులు కేటాయించాలని సూచించారు.. అనంతరం చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ అత్యుత్తమ మార్కెట్ గా అభివృద్ధి చెందేందుకు పాలకవర్గ సభ్యులతో పాటు రైతుల సహాయ సహకారాలు తీసుకుంటామని, రైతులకు గిట్టుబాటు ధర అందిస్తూ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు పెంచి మార్కెట్ వచ్చే ఆదాయాన్ని పెంచడంతోపాటు వనరులను సద్వినియోగం చేసుకునే విధంగా ఇల్లందకుంట మండలం, వీణవంక మండల కేంద్రంలో నా వార్డు నిధులతో గోదాములు నిర్మించుటకు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ప్రతిపాదనలు తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాలక మండలి సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి కరుణాకర్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి-12 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపెల్లి జిల్లా పోలీస్ శాఖలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా వచ్చిన కరుణాకర్ నేడు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## యాదవుల హక్కుల సాధనకై పోరాడదాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ .



**రాయికల్ మండలం, అయోధ్య గ్రామం మార్చి12 ( ప్రజా జ్యోతి ):** అత్యధిక జనాభా ఉన్న కులాలలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులకు జనాభా దామాషా ప్రకారం యాదవులకు న్యాయంగా దక్కాల్సిన ప్రాధాన్యత దక్కడం లేదని,యాదవ హక్కులు సాధించుకునే వరకు అందరం ఏకమై పోరాడదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. అయోధ్య-ఉప్పుమడుగు గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా యాదవుల సమస్యల పరిష్కారం, సభ్యత్వాల ద్వార సంఘ బలోపేతం యాదవ హక్కుల సాధన గురించి చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు..అనంతరం అయోధ్య ఉప్పుమడుగు గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 50 మంది సభ్యత్వం తీసుకోగ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదవనేని రాజలింగం యాదవ్ ,మండల ఇంచార్జిలు గంగవేణి కొమురయ్య యాదవ్, తాలూక రాజేష్ యాదవ్ లతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ..ఈ కార్యక్రమంలో..యాదవ సంఘ సభ్యులు..ఒర్రె మల్లేశం యాదవ్, కాసవేణి మహేష్ యాదవ్, తాలూకా రాజేశం యాదవ్, గంగన్న యాదవ్, భూపతి రాజేందర్ యాదవ్, ఒర్రె రమేష్ యాదవ్, దుగ్గిళ్ల కుమార్ యాదవ్, సుమలత యాదవ్, జల యాదవ్, నర్సు యాదవ్, జమున యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో "చావా" చిత్ర ప్రదర్శన

**కోరుట్ల మార్చి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి:** బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.యాదగిరి బాబు, జిల్లా నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, సుధవేనీ మహేష్ సమక్షంలో కోరుట్ల భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో కలసి స్వరాజ్య సంగ్రామ సమర యోధుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు, శంభజి మహారాజ్ వీరగాథ చావా చిత్రాన్ని వీక్షించారు. చావా చిత్రాన్ని అందరితో కలిసి విక్షించేలా అవకాశం కల్పించిన కోరుట్ల పట్టణ అధ్యక్షులు భింగి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, అక్కేనపల్లి వెంకట రమణ, ఉప్పులుటీ రాఘవులు, ఎన్నారై అయిలపూర్ నివాసి నిమిషకవి నవీన్, గుంటుక మహేష్, మిట్టపెల్లి రవీందర్, రాధరపు సత్యనారాయణలకు ప్రత్యేక ధన్యవదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ, జిల్లా నాయకులు, కార్యకర్తలు, బజరంగ్ దళ్, ఏబీవీపీ, విహెచ్పి, ఆర్ఎస్ఎస్ నాయకులు, శిశు మందిర్ విద్యార్థులు, హిందూ బంధువులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొని చిత్రాన్ని వీక్షించి మహావీరుడు శ్రీ చత్రపతి శంబాజీ వీరత్వాన్ని కొనియాడారు. అలాగే ప్రతి హిందూ బంధువులు ఈ చిత్రాన్ని చూడాలి, చూపించాలని కోరారు.



# ఘనంగా కామదహనం

- కామదహనం అంటే ఏమిటి ? కామదహనం ఎందుకు జరుపుకోవాలి ??
- హోలీ పండుగ రోజు రంగులను ఎందుకు చల్లుకోవాలి.





**జగిత్యాల టౌన్, మార్చి 12,ప్రజా జ్యోతి:** జగిత్యాల పట్టణంలో పలు వీధులలో కామదహనాన్ని యువతి యువకులు ,చిన్న పెద్దలూ అందరూ కలిసి బాజా బజంత్రీలతో కామ దహన్నాని ఘనంగా జరుపుకున్నారుకామ దహన విశిష్టతభౌతిక కామ వాంఛలన్నీ తగలబెట్టి, ధర్మబద్ధంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో కామ దహనం యొక్క పరమార్ధం. మన భారతీయ హిందూ సాంప్రదాయ, ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వదినానికి సంబంధించిన ఒక ప్రత్యేక తిధి, నక్షత్ర రోజులలో తెలుగు నెలల ఆధారంగా వేడుక జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది అని పండితులు తెలియ చేస్తున్నారు ప్రతి సంవత్సరం ఇది పునారావృతం అవుతుంది. ఒక ప్రత్యేకమైన పండుగను అదే ప్రత్యేకమైన రోజునాడు ఎందుకు జరుపు కోవాలి అనేది జ్యోతిష ఆధారంగా తెలుస్తుంది. ప్రస్తుత హోలీ పండగ అనేది ఎప్పుడు, ఏలా జరుపుకోవాలి అనే విషయంలో ధర్మసింధు, నిర్ణయ సింధు మొదలగు ప్రామాణిక గ్రంధాల ఆధారంగా వివరణ పరిశీలించి చూడగా కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు చేయాలని నిర్ణయం చేసారు, అందుకే కాముని పున్నమి అనే పేరు వచ్చింది. ఈ పండగను యావత్ భారత దేశ ప్రజలు అన్ని ప్రాంతలవారు ఆనందంగా జరుపుకుంటారు.పురాణ గ్రంధాల ఆధారంగా చూడగా కామ దహనం..పార్వతి దేవి పరమ శివుడిని వివాహం చేసుకోవడానికి సహయంగా శివుని తపస్సును భంగ పరచమని కామ దేవుడిని అడుగుతుంది. అప్పుడు కామదేవుడు ఆ తపస్సులో ఉన్నశివుడి ఏకాగ్రతను భంగం పరచడానికి అతనిపై పూలబాణం వదులుతాడు. తన తపస్సుకు భంగం కల్గించింది ఎవరా? అని ఆ పరమశివుడు తన త్రీనేత్రం దివ్యదృష్టితో చూడగా అదికామదేవుడని గ్రహించి తన ముక్కంటిని తెరిచి కామదేవుడి శరీరాన్ని భస్మం చేస్తాడు. కామదేవుని భార్య రతిదేవి పరమ శివుడికి వద్దకెళ్లి వేడుకోగా తిరిగి కామ దేవుడిని బతికిస్తాడు. శివుడు కామాన్ని దహించిన సంఘటనకు ప్రతీకగా కామదహనం చేయడమనే ఆచారం నేటికి కొనసాగుతు వస్తుంది. సహేతుకంగా గమనిస్తే మనిషిలోని కోరికలను దహింపజేసుకుని మానసిక ఆరోగ్యాన్ని పెంపోందించుకోవాలనేదే ఈ పండగలోని అంతరార్ధం అని లక్ష్మీ నరసింహ స్వామి ఉపాసకులు పండితులు శ్రీ పూర్ణచంద్ర చార్యులు తెలిపారు.

## గ్రామీణ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి

- గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్.





**జగిత్యాల, మార్చి 12, ప్రజాజ్యోతి:** గ్రామీణ మహిళలు అందరూ అన్ని రంగాలలో ముందుకు వెళ్లి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు.జగిత్యాల మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయంలో మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మహిళలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని, మహిళ సంఘాల కు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ఆర్.టి.సి.బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, లోను భీమా,పలు ఎంటర్ పెన్యూర్ యూనిట్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులుగా, ఏకరూప దుస్తుల తయారీ,కొనుగోలు కేంద్రాలు, వడ్డీ లేని రుణాలు ఇంకా పలు పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం జరుగుతుందని, ఇటువంటి ప్రోత్సాహకాలు అందుకొని మహిళలు మంచి మంచి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతు బ్యాంక్ లింకేజీ,స్త్రీనిధి రుణాలతో మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, మంచి మంచి ఆదయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు., అంతకు ముందు రూరల్ మరియు అర్బన్ మండలాల అన్నపూర్ణ,అక్షర మండల సమాఖ్యల సర్వసభ్య సమావేశం నిర్వహిచి నూతన పాలక వర్గ సభ్యులను గ్రామ సమాఖ్య సభ్యులు ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలో డిపియం మానిక్ రెడ్డి,మండల ఎపియం వి.గంగాధర్, డియంజి దేవయ్య, సి.సి.లు పి.గంగారాం,రవీందర్ మరియా, విధ్యాసాగర్,రూరల్ అధ్యక్షురాలు మారు. సత్తవ్వ,ఆర్బన్ అధ్యక్షురాలు దేశవేని.గంగభావని,సభ్యులు,సిబ్బంది పద్మ,రెండు మండలాల్లోని అన్ని గ్రామ ల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు వి ఓ ఏ లు తదితరులు హాజరయ్యారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక






**జగిత్యాల టౌన్, మార్చి12, ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా స్కౌట్ అండ్ గైడ్ నూతన కార్యవర్గాన్నిజ గిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కమిటీ నుండి పరిశీలకులుగా వచ్చిన ఏఎస్ఓసి వెంకటేశ్వర్లు జిల్లా విద్యాధికారి రాము ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ ( స్కౌట్స్ ) గా బియ్యాల హరి చరణ్ రావు , జిల్లా కార్యదర్శి గా కొలగని మధు సుధన్ , సంయుక్త కార్యదర్శి గా జమున రాణి , కమీషనర్ (గైడ్స్) అజితా , కమీషనర్ (కబ్స్) వినోద్ గౌడ్ , కోశాధికారి నర్సయ్య, ఆర్గనైజింగ్ కమిషనర్ ( స్కౌట్స్ ) వెంకటేశ్వర్లు , ఆర్గనైజింగ్ కమీషనర్ ( గైడ్స్ ) పద్మజ , ట్రైనింగ్ కమిషనర్ ( స్కౌట్స్ ) నాగరాజు , ట్రైనింగ్ కమిషనర్ ( గైడ్స్ ) సంగీత ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్గవర్గ సభ్యులకు జిల్లా విద్యాధికారి రాము మరియు ఏఎస్ఓసి వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా ఎన్నికైన కార్యవర్గం యొక్క పదవి కాలం 5 సంవత్సరాలు ఉంటుంది అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న కబ్ మాస్టర్స్, స్కౌట్ మాస్టర్స్ మరియు గైడ్ కెప్టెన్స్ పాల్గొన్నారు.